# సతర్కతా జాగురుకతా నమః 2025( విజిలెన్స్ అవేర్ నెస్ వీక్) కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి










**తిరుపతి/ పెన్ పవర్ / నవంబర్ 02:**

రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతిలో "సతర్కతా జాగరుకతా (విజిలెన్స్ అవేర్ నెస్ వీక్) నమః%--% 2025" కార్యక్రమం వారం రోజులపాటు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయిన తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి జీవితంలో నిజాయితీ,నిబద్ధత,పారదర్శకత ఉండాలని,యువతలో డిజిటల్ చైతన్యం రావాలని,ఆలోచనా సామర్థం పెంపొందించుకోవాలని తెలిపారు."జ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకొచ్చిన ఈ-గవర్నెన్స్ వంటి సంస్కరణలు పారదర్శక పాలనకు దారితీశాయని, నారా లోకేష్ గారు యువత కోసం డిజిటల్ రంగంలో నూతన సంస్కరణలు తీసుకొస్తున్నారు అని తెలిపారు.జ విశ్వవిద్యాలయం అధ్యాపకులు మాట్లాడుతూ తుడా చైర్మన్ గా డాలర్స్ దివాకర్ రెడ్డి గారు అయినప్పటి నుండి తుడా పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ, అందులో భాగంగా "ఆపరేషన్ స్వర్ణ" కార్యక్రమం ద్వారా స్వర్ణముఖి నదికి పూర్వ వైభవం తీసుకోవడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు అని, ఈ కార్యక్రమం ఒక్క తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికే సాధ్యం అవుతుంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు.జ విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ 2025 కార్యక్రమంలో వివిధ రంగాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు, తర్వాత తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని సంస్కృత విశ్వవిద్యాలయం అధ్యాపకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విశ్వవిద్యాలయ అధికారులను,విద్యార్థులను ఆయన అభినందించారు.

## మహిళా కార్మికురాలికి సన్మానం



**గూడూరు, పెన్ పవర్, నవంబర్,2**

గూడూరు మున్సిపాలిటీలో ఐదవ సచివాలయం పరిధిలో పారిశుద్ధ్య ఔట్ సోర్సింగ్ మహిళా కార్మికురాలిగా పనిచేసిన మందా రామమ్మ పదవీ విరమణ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. స్థానిక సి.ఐ.టి.యు కార్యాలయంలో భూలోక మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథులుగా జిల్లా నాయకులు దారా కోటేశ్వరరావు, వడ్డిపల్లి చెంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోటి కార్మికులు రామమ్మకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బి.వి.రమణయ్య, యన్.వెంకటరమణ, ఏ.శాంతి వర్ధన్, పి.పి.పెంచల ప్రసాద్, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం






**గూడూరు, పెన్ పవర్,నవంబర్,2**

గూడూరు రెండవ పట్టణం అడవి కాలనీలో గాడ్స్ లవ్ వెల్ఫేర్ ట్రస్ట్ అనాధాశ్రమంలో వంటల కాసా రామ్మూర్తి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు కుమారుడు సురేంద్ర, కోడలు విజయమ్మ సహకారం తో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఉపాధ్యక్షులు అత్తి మంజూరి గోపాల్, దాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ దేవుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంటర్నేషనల్ సండే స్కూల్ దినోత్సవం




**గూడూరు,పెన్ పవర్,నవంబర్,2:**

వాకాడు సెయింట్ జేమ్స్ లూథరన్ చర్చ్ ప్రాంగణంలో ఇంటర్నేషనల్ సండే స్కూల్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాస్టర్ ప్రశాంత్ బాబు, డా. డేనియల్ చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగింది. సండే స్కూల్ విద్యార్థులు భక్తిగీతాలు, నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు స్వరూపరాణి, ప్రసన్న, దీనలక్ష్మి, ఇందిరా ప్రసన్నకు సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఉమెన్ మహాసమాజం అధ్యక్షురాలు శ్యామల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చర్చ్ కమిటీ సభ్యులు, యూత్, ఉమెన్ సమాజ్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోలా శంకరుని దర్శించుకున్న రాజస్థాన్ స్టేట్ మినిస్టర్

**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 2 :**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని రాజస్థాన్ స్టేట్ మినిస్టర్ కృష్ణ కుమార్ కేకే విష్ణోయ్ శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కల్పించారు. దర్శనానంతరం శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించి, స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.



## ఉదారత చాటిన కోటేశ్వర బాబు

### షికారీలకు దుప్పట్లు పంపిణీ









**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,నవంబర్ 2 :**

అసలే వర్షాకాలం.. అందులోనూ చలి తీవ్రత అధికంగా ఉంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఎపీడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ కోటేశ్వరబాబు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడు పంచాయతీ పరిధిలోని ఈశ్వరయ్య కాలనీలో షికారులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే ఈ కాలనీలోని పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వర బాబు మాట్లాడుతూ తనకున్న దాంట్లో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. అన్ని సమస్యలను అనుభవించిన నాకు పేదల కష్టాలు తెలుసునని చెప్పారు. అందుకే పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కేధారి రాధాకృష్ణకు మాతృవియోగం..





**శ్రీకాళహస్తి ,పెన్ పవర్, నవంబర్ 2 :**

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కేథారి రాధాకృష్ణ మాతృమూర్తి శతాధిక వృద్ధురాలు కేతారి నరసమ్మ(103) పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు కందారపు మురళి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి.నాగరాజు సిపిఐ పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురువయ్య నరసమ్మకు నివాళులు అర్పించి రాధాకృష్ణ కు మనో ధైర్యాన్ని ఉండాలని భరోసా ఇచ్చారు.

## విద్యుత్ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం



**గూడూరు, పెన్ పవర్, నవంబర్,2**

పట్టణ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న సెంట్రల్ లైటింగ్ (విద్యుత్) పనులను శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదివారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. వివేకానంద రోడ్ ప్రాంతం వద్ద వాటర్ ట్యాంక్ సమీపంలో జరుగుతున్న లైటింగ్ ఏర్పాటును పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం





**గూడూరు, పెన్ పవర్,నవంబర్,2**

గూడూరు మండలం మిఠాత్మకూరు గ్రామంలో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, జడ్పిటిసి యామిని, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మహేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మెట్ట రాధాకృష్ణారెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు యల్ల శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ప్రజా వ్యతిరేక నిర్ణయమని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో 17 కొత్త మెడికల్ కాలేజీలు రాష్ట్రానికి వచ్చిన విషయం గుర్తు చేశారు. ప్రజా ఆరోగ్యంపై దృష్టి పెట్టకుండా 4800 కోట్ల రూపాయల వ్యయాన్ని కూడా ప్రభుత్వం మానేసిందని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెడ్ సంస్థ వితరణ





**గూడూరు, పెన్ పవర్,నవంబర్,2:**

గూడూరు పట్టణంలో ఆదివారం పలుచోట్ల రిహాబిలిటేషన్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ డిజేబుల్ (రెడ్ సంస్థ) ఆధ్వర్యంలో కార్తీక్ మాసం పురస్కరించుకొని 30 మంది పేద దివ్యాంగులకు, వృద్ధులకు దుప్పట్ల అందజేయడమైనది. కోబాకు గణేష్ కుమార్ కుటుంబ సభ్యుల దాతృత్వంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో రెడ్ సంస్థ ప్రతినిధి మెదూరు శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

